క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ: పట్టణంలోని నెహ్రూగంజ్‌లో వడ్డేపల్లి కాశీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, 30 వవార్డు మాజీ కౌన్సిలర్ మారగోని నవీన్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, ఫౌండేషన్ అధ్యక్షుడు వడ్డేపల్లి కాశీరాం, మేడి శ్రావణకుమారి, ఎడ్ల కాంచనమాల, వడ్డేపల్లి శ్రీమహాలక్ష్మి, కొవ్వూరి సుశీల్‌కుమార్, బోయ దుర్గాప్రసాద్, లక్ష్మీనారాయణ, ప్రసాద్, లింగస్వామి, లక్ష్మి, విజయ పాల్గొన్నారు.

ఉరుమడ్లలో చలివేంద్రం ప్రారంభం

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ప్రజల దాహార్తి తీర్చడానికి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీఎంపీటీసీ పోలగోని స్వామి, నాయకులు పల్లపు బుద్దుడు, జనపాల శ్రీను, పాకాల దినేష్, ఉయ్యాల నరేష్, మర్రి రమేష్, శ్రీకాంత్, శ్రీను, కార్యదర్శి ఉపేందర్ పాల్గొన్నారు.

మాస్టర్ మైండ్ విద్యార్థుల ప్రతిభ



బహుమతులు అందుకున్న విద్యార్థులు

నకిరేకల్ : స్టేట్ లెవల్, జోనల్ లెవల్‌లో నిర్వహించిన ఎక్స్‌ప్లోరా టెస్ట్‌లో పట్టణంలోని మాస్టర్ మైండ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. స్టేట్ లెవల్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో సాయిరాం, దేవాన్ష్ రితికలు నిలిచారు. ఈ సందర్భంగా వారు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో సీబీఐ రిటైర్డ్ జేడీ లక్ష్మీనారాయణ బహుమతులు అందుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కనుకుంట్ల సునీతావెంకట్‌రెడ్డి శనివారం తెలిపారు. విద్యార్థులను మాస్టర్ మైండ్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ రాజుసంఘాని అభినందించారు.

ప్రతిభచాటిన విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందనలు



పతకాలు సాధించిన విద్యార్థులతో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ : మండల కేంద్రంలోని సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థులు ఇటీవల మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన జాతీయ ఉడ్‌బాల్ అండర్–14 విభాగంలో ప్రతిభ చాటారు. బాలికల విభాగంలో గోల్డ్ మెడల్, బాలుర విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన ఐదుగురు విద్యార్థులను శనివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మునుగోడు క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పులి రాజు, ప్రిన్సిపాల్ ఝాన్సీ, పీఈటీ పవన్ ఉన్నారు.

విద్యార్థిని నిత్యారెడ్డికి గణిత ఎక్సలెన్స్ అవార్డు



నిత్యారెడ్డికి అవార్డు అందజేస్తున్న మంగారెడ్డి

నల్లగొండ : పట్టణానికి చెందిన మూడో తరగతి విద్యార్థిని పబ్బత్‌రెడ్డి నిత్యారెడ్డి రాష్ట్రస్థాయి గణిత ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా హైదరాబాదులో శనివారం నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో రూ.2500నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం, మెమెంటోను తెలంగాణ రాష్ట్ర విద్య శిక్షణ పరిశోధనా సంస్థ ప్రొఫెసర్ మంగారెడ్డి నుంచి అందుకున్నారు. స్వమేధ ఎడ్యుకేషన్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మేకింగ్ ఇండియాలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు గణిత అంశాలపై పరీక్ష నిర్వహించగా నిత్యారెడ్డి ప్రతిభ చూపి ప్రథమ బహుమతి సాధించింది. అవార్డు సాధించడం పట్ల అరబిందో పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ మర్రెడ్డి, రమణ ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్వమేధ ఎడ్యుకేషన్ సర్వీసెస్ వ్యవస్థాపకుడు నడింపల్లి రవికుమార్, విద్యార్థిని తల్లిదండ్రులు పబ్బత్‌రెడ్డి శ్రీధర్‌రెడ్డి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

దారిలో ధాన్యం.. జరభద్రం!

- రాత్రి సమయంలో ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- రైతులకు అవగాహన కల్పించాలంటున్న ప్రయాణికులు





ఉప్పలపహాడ్‌లో ధాన్యం ఆరబోసి రాళ్లు ఉంచిన రైతులు, కొప్పోలు శివారులో..

కేతేపల్లి : ప్రస్తుతం యాసంగి వరికోతలు ప్రారంభంకావడంతో మండలంలోని వివిధ గ్రామాల రైతులు ధాన్యం ఆరబోసేందుకు కల్లాలు లేక రహదారులపైనే ఆరబోస్తున్నారు. దీంతో ఆయా గ్రామాలకు వెళ్లే వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. ధాన్యం రాశులకు రక్షణగా రోడ్డుపై అడ్డగోలుగా పెడుతున్న బండరాళ్లతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈఏడాది మూసీ ఆయకట్టుకు యాసంగి సీజన్‌లో నీటిని విడుదల చేయడంతో మండలంలోని ఆయకట్టు గ్రామాలలో వరిధాన్యం దిగుబడి బాగా వచ్చింది. ధాన్యం పచ్చిగా ఉండడంతో ఆరబెట్టేందుకు వ్యవసాయ బావుల వద్ద కల్లాలు లేకపోవడం, కొనుగోలు కేంద్రాలలో సరిపడా స్థలం లేకపోవడంతో వరిపొలం కోయగానే రైతులు ధాన్యాన్ని నేరుగా రోడ్లపైకి తీసుకువచ్చి ఆరబోస్తున్నారు. ఈ క్రమంలో కొర్లపహాడ్, చీకటిగూడెం గ్రామాలలో నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటే హైవేతో పాటు, కొప్పోలు, ఉప్పలపహాడ్, భీమారం గ్రామాలలో బీటీ రడ్లు పూర్తిగా ధాన్యం రాశులతో నిండిపోయాయి. ధాన్యానికి రక్షణగా రైతులు రోడ్డుపైనే పెద్దపెద్ద బండరాళ్లు పెడుతుండడంతో రాత్రివేళ ఆయా రోడ్లపై ప్రయాణించే వాహనాదారులకు దగ్గరకు వచ్చే వరకు రోడ్డుపై ఉంచిన రాళ్లు కనబడక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భయాందోళన చెందుతున్నారు. ప్రతి ఏడాది ఇదే పరిస్థితి నెలకుంటుందని వాహనదారులు వాపోతున్నారు. రోడ్లపై ప్రమాదాలు జరిగిన తర్వాత హడావుడి చేసే పోలీసులు రోడ్లపై ధాన్యం రాశులు పోసి ప్రమాదకరంగా రాళ్లు పెడుతున్నా పట్టించుకోకపోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరగక ముందే పోలీసులు మేల్కొని రోడ్డుపై ధాన్యం ఆరబోయకుండా ఉండడంతో పాటు రాళ్లు పెట్టకుండా రైతులకు అవగాహన కల్పించాలని వాహనదారులు కోరుతున్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు : నియోజకవర్గంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నూతనంగా ట్యాంక్‌ల నిర్మాణం చేపట్టి కృష్ణాజలాలు, గ్రామపంచాయతీ మోటార్ల నీరు వేర్వేరుగా నింపాలని సూచించారు. ఎక్కడా పైపులైన్లు లీకేజీలు ఉన్నా వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. ఏ ఒక గ్రామంలో నీటి సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకొస్తే నూతనంగా బోర్లు వేయిస్తానన్నారు. అనంతరం ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. ప్రతి నీటి బొట్టును గ్రామాల్లోని చెరువులు, కుంటలకు మళ్లించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో ఉన్న 501చెరువులను అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధుల మంజూరు చేయిస్తానన్నారు. అందులో భాగంగా మొదటి దఫాలో 193చెరువులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వం దగ్గరకు పంపానన్నారు. ప్రధానంగా వాగుల్లో చెక్‌డ్యామ్‌లతో పాటు డైక్‌ల నిర్మాణం చేపట్టాలన్నారు. వాగుల నుంచి చెరువులకు నీరు మళ్లే ఫీడర్‌చానల్స్ మరమ్మతులు చేయించాలని సూచించారు. సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, చండూరు ఆర్డీఓ శ్రీదేవి, తెలంగాణ ఇంజనీరింగ్‌ల ఫోరం రాష్ట్ర నాయకులు మేరెడ్డి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, మిషన్ భగీరథ ఎస్ఈ నాగేశ్వరరావు, ఎస్ఈ భద్రు, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ఈ కృష్ణయ్య, ఈఈలు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.



ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

ప్రారంభమైన శ్రీసీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు

శాలిగౌరారం : మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలు ఈ నెల 11వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ప్రతీ సంవత్సరం చైత్ర శుద్ధ పంచమి రోజున ప్రారంభమై చైత్రశుద్ధ చతుర్దశి వరకు వైభవంగా కొనసాగనున్నాయి.

శ్రీషిరిడిసాయి మందిరంలో ఉత్సవాలు

నకిరేకల్ : పట్టణంలోని శ్రీషిరిడిసాయి మందిరంలో శ్రీరామనవమి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక శివాలయం నుంచి శ్రీసీతారాముల విగ్రహాలను మేళతాళాలతో ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం సీతారాముల విగ్రహాలకు మంగళస్నానాలు చేయించి ముస్తాబు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా, ఆలయ చైర్మన్ వనమా వెంకటేశ్వర్లు, ప్రతినిధులు యాట మధుసూదన్‌రెడ్డి, ఉప్పల వెంకటరమణ, తోనుపునూరి రాంబాబు, వలిశెట్టి స్వప్న, నోముల గోవిందరాజులు, పిల్లలమర్రి సునీత, శ్రీనివాస్, వేణు, మధుసూదన్, శ్రీనివాస్‌లు, రాంరెడ్డి, భిక్షమయ్య పాల్గొన్నారు.

గోటితో వలిచిన తలంబ్రాలు..

శ్రీరామనవమిని పురస్కరించుకుని పట్టణంలో వాసవీ వనితా క్లబ్, కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం గోటితో తలంబ్రాలు వలిచి ముత్యాలతో రామనామ జపం చేసి పట్టణంలోని అన్ని దేవాలయాలకు అందజేశారు. కార్యక్రమంలో ఆయా క్లబ్‌ల అధ్యక్షులు కందగట్ల శ్వేత, తేలకుంట్ల రాజు, ప్రతినిధులు రేపాల పరిమళ, కొండ్లె శైలజ, కందగట్ల బాలాజీ, శ్రీకాకోళంల వెంకన్న, బ్రహ్మదేవర వేణు, వీరవెల్లి రాగకవిత, హైమావతి, గుండా స్రవంతి, పద్మ, మంగమ్మ తదితరులు ఉన్నారు.

శ్రీరామనవమికి ఏర్పాట్లు పూర్తి

మర్రిగూడ : మండల కేంద్రంతో పాటు మేటిచందాపురం, రాంరెడ్డిపల్లి, కొండూరుతో పాటు పలు గ్రామాల్లో నిర్వహించే శ్రీరామనవమికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయా ఆలయాల అర్చకులు శనివారం తెలిపారు. మండల కేంద్రంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారామచంద్ర స్వామివారి కల్యాణోత్సవం అనంతరం మాజీ ఎంపీపీ కట్కూరు వెంకటేష్‌గౌడ్ ప్రభావతి, పంతంగి గీతాలక్ష్మీపతి గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి లోక వెంకటశర్మ తెలిపారు.



నకిరేకల్ : సీతారాముల విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న సాయిమందిరం ప్రతినిధులు

ఆలయాలు ముస్తాబు

కేతేపల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఆలయాలు ముస్తాబయ్యాయి. మండల పరిధిలోని కొర్లపహాడ్, బండపాలెం, కేతేపల్లి, చీకటిగూడెం తదితర గ్రామాల్లో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాలలో శ్రీరామనవమిని ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. బండపాలెంలో పురాతనంగా ఉన్న పెద్ద రాతిగుట్టపై వెలిసిన ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలను ప్రతిఏటా ఘనంగా నిర్వహించనున్నారు. ఇక్కడ కల్యాణం అనంతరం భక్తులకు మహా అన్నదానం ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

సీఎం సహాయనిధి పేదప్రజలకు వరం

- ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం : సీఎం సహాయ నిధి పేదలకు వరమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో శాలిగౌరారం మండలంలోని 25మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.10.68లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేసి మాట్లాడారు. లబ్ధిదారులు సీఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, మాజీ ఎంపీటీసీ నోముల జనార్దన్, రవి, భూపతి వెంకన్న, శ్రీనివాస్, బోడ విజయ్, శానాల యుగంధర్‌రెడ్డి, అంజయ్య, రమేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సామేల్

రాష్ట్రంలో నియంత పాలన సాగిస్తున్న కాంగ్రెస్



సమావేశంలో మాట్లాడుతున్న నర్సయ్యగౌడ్

మునుగోడు : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నియంతపాలన కొనసాగిస్తుందని మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నాయకుడు బూర నర్సయ్యగౌడ్ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు హామీ ఇచ్చిన ప్రభుత్వం నేడు వాటిని అమలు చేకపోగా అడిగిన వారిపై అక్రమ కేసులు బనాయించి భమ భ్రాంతులకు గురిచేస్తుందన్నారు. అంతే కాకుండా హైదరాబాద్‌లో విలువైన భూములను విక్రయించి వందల కోట్లు పొగుచేసుకునేందుకు సీఎం, మంత్రులు కుట్రలు పనుతున్నారని అన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి బొడిగే అశోక్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణుకుమార్, పార్టీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, మాదగోని నరేందర్‌గౌడ్, దాం విష్ణు, వీరేషం, లింగస్వామి, మారయ్య ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రామగిరి (నల్లగొండ) : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, కవులు

రామగిరి (నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని వీటీకాలనీలో గల కాకతీయ పీజీ కళాశాలలో తెలుగు విభాగం పూర్వ, ప్రస్తుత విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సమ్మేళనంలో ప్రముఖ కవి, రచయిత తండు కృష్ణ కౌండిన్య పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, రచయిత కోమటి మధుసూదన్, సురేష్, వెంకటమ్మ, అమృతారెడ్డి ఉన్నారు.

మునుగోడు : మండలంలోని పలివెల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2002–03 సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు శనివారం ఆ పాఠశాలల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఒకరికొక్కరూ యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



మునుగోడులో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, నాయకులు



నల్లగొండ టూటౌన్ : ఎంజీయూలో..



చిట్యాలలో నివాళులర్పిస్తున్న నాయకులు

మునుగోడు : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల నాయకులు పాల్గొన్నారు.

గొప్పదార్శనికుడు బాబు జగ్జీవన్‌రామ్

నకిరేకల్ : భారతదేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచే గొప్పదార్శనికుడు బాబు జగ్జీవన్‌రామ్ అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం పట్టణంలో అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళుర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ మాచర్ల సైదులు, మార్కెట్ చైర్‌పర్సన్ గుత్తా మంజుల, తహసీల్దార్ జమురుద్దీర్, మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా, టీపీసీసీ మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, విగ్రహదాత కందాల పాపిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుకన్య, నాయకులు పాల్గొన్నారు.

వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో..

పట్టణంలో కేవీపీఎస్, బహుజన మహాసభ, డీటీఎఫ్, బీజేపీ, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కేవీపీఎస్, డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటెపాక కృష్ణ, బి.వెంకటేషం, సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, వంటెపాక వెంకటేశ్వర్లు, బహుజన మహాసభ నాయకులు చెట్టిపల్లి కాశీరాం, బొల్లికొండ లింగయ్య, తిరుగుడు రవి, పుణ్యమూర్తి, యాతాకుల శేఖర్, డీటీఎఫ్ నాయకులు సైదులు, యాదగిరి, మహేశ్వర్, నర్సింహాచారి పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

నల్లగొండ టూటౌన్ : పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్జీ కాలేజీ ఎదుట ఉన్న ఆయన విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, నాయకులు శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చింత ముత్యాల్‌రావు, మిర్యాల వెంకటేశం, జగ్జీవన్‌రామ్, శాంతిస్వరూప్ పాల్గొన్నారు.

ఎంజీయూలో జగ్జీవన్‌రామ్ జయంతి..

నల్లగొండ టూటౌన్ : మహాత్మాగాంధీ యూనివర్సిటీలో శనివారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి యూనివర్సిటీ రిజిస్ట్రార్ అల్వాల రవి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సమన్వయకర్త మద్దిలేటి, అధ్యాపకులు ఎం.ఆనంద్, రామచంద్రం, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, వీరస్వామి పాల్గొన్నారు.

వివిధ సంఘాల ఆధ్వర్యంలో..

నల్లగొండ టౌన్ : పట్టణంలో పలు సంఘాలు ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బొర్ర సుధాకర్, కత్తుల జగన్, కత్తుల షన్ముఖకుమార్, దున్న యాదగిరి, అంబేద్కర్, ప్రసాద్, అంజిబాబు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం నాయకులు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, వంగూరి నారాయణ, గుండు వెంకటేశ్వర్లు, కూరెల్ల విజయ్‌కుమార్, రమేష్‌గౌడ్, శ్రీనివాస్, సతీష్, పగిల్ల కృష్ణ, పాలడుగు నాగార్జున, విక్రమ్, వంటెపాక యాదగిరి, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్, దేవయ్య, చరణ్ పాల్గొన్నారు.

బాబుజగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి

చండూరు : భారత మాజీ ఉపప్రధాని బాబుజగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు కొనియాడారు. శనివారం పట్టణంలో బాబుజగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక కోఆర్డినేటర్ అన్నెపర్తి యాదగిరి, రాష్ట్ర నాయకులు, మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్, కురుపాటి సుదర్శన్, ఆంజనేయులు, పెరిక శంకర్, ఇరిగి రామకృష్ణ, దుర్గాప్రసాద్, ప్రశాంత్ పాల్గొన్నారు.

కనగల్ : మండల కేంద్రంలో శనివారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని దళిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

చిట్యాల : పట్టణంలో మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం వివిధ పార్టీల నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, మహనీయుల విగ్రహాల ఫౌండర్ పోకల దేవదాసు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, వనమా వెంకటేశ్వర్లు, బోడ స్వామి, ఎద్దులపురి కృష్ణ, పోకల అశోక్, యేసురత్నం, దేశపాక రాజేష్, గణేష్, భిక్షం, స్వామి పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, ఏపీఎం కడియం రాంమ్మోహన్, ఆర్ఐ కుమార్‌రెడ్డి, సిబ్బంది రాఘవేంద్ర, గోవింద్, లక్ష్మణ్, శేఖర్ ఉన్నారు.

కేతేపల్లి : మండలంలోని బండపాలెంలో శనివారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంగూరి రాము, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి ప్రసాద్, వెంకటరత్నం, అనిల్, అశోక్, సందీప్, సురేష్, తేజ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని ప్రభుత్వం కార్యాలయంలో, ప్రతి గ్రామపంచాయతీలో శనివారం వివిధ పార్టీల నాయకులు బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ, చిరుమర్తి యాదయ్య, చింతపల్లి బయన్న, కొత్త నరసింహ, సైదులు, యాదగిరి ఉన్నారు.

తిప్పర్తి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి తహసీల్దార్ పరుశురాములు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

మర్రిగూడ : మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో శనివారం సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.చినమునయ్య, సూపరింటెండెంట్ యాకుబ్, సిబ్బంది పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండల కేంద్రంలో శనివారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునిల్, నాయకులు అంబేద్కర్, శ్రీను, సైదులు, వెంకటయ్య, ప్రతాప్, జానయ్య, తిరుమలేష్ పాల్గొన్నారు.



నకిరేకల్ : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీరేశం



నల్లగొండ టూటౌన్ : నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



కట్టంగూర్ : ఎంపీడీఓ కార్యాలయంలో..



నార్కట్‌పల్లిలో..



కనగల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

శ్రీరాములు సేవలు మరువలేనివి

నకిరేకల్ : న్యూడెమోక్రసీ పార్టీ బలోపేతానికి చెరుకు శ్రీరాములు చేసిన సేవలు మరువలేనవని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎం.డేవిడ్‌కుమార్ అన్నారు. ఇటీవల మృతి చెందిన చెరుకు శ్రీరాములు సంతాప సభను శనివారం పట్టణంలోనిర్వహించారు. ఈ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సభలో అంబటి చిరంజీవి, సుకన్య, సాగర్, శ్రీనివాస్, కొమరయ్య, ప్రసన్నరాజ్ పాల్గొన్నారు.

సూక్ష్మరూపంలో శ్రీరాముడి విల్లు బాణం

చిట్యాల : పట్టణానికి చెందిన స్వర్ణకారుడు కటకం నవ్యహరికుమార్ శ్రీరామనవమిని పురస్కరించుకొని బంగారంతో జైశ్రీరాం అక్షరాలతో పాటు, శ్రీరాముడి విల్లు బాణంను సూక్ష్మరూపంలో తయారు చేశారు. వీటి తయారీకి 4గ్రాముల బంగారం ఉపయోగించినట్లు ఆయన తెలిపారు.

